# నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, తదితరులు



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ తదితరులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 8 : నియోజకవర్గ అభివృద్ధే తమ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాలుగోసారి విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్‌కు శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసానికి చేరుకొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. వరుసగా నాలుగోసారి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ యూత్ జిల్లా మాజీ కార్యదర్శి రాచమల్ల సురేశ్ ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకుడు విశ్వనాథం పాల్గొన్నారు.

**మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తా**

మణికొండ, డిసెంబర్ 8 : మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. నియోజకవర్గంలో 4వ సారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ప్రకాశ్‌గౌడ్‌ను రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యూష ఫౌండేషన్ చైర్‌పర్సన్ సరోజిని, మహిళా నాయకురాళ్లు నాగలక్ష్మి, స్వప్న, శీలా, స్పందన పాల్గొన్నారు.



ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సురేశ్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, నాయకులు పాపయ్య యాదవ్, రాము యాదవ్, డిన్ను, రాజు నాయక్, నరసింహ గౌడ్, రాజు పాల్గొన్నారు.
*– (బండ్లగూడ, డిసెంబర్ 8)*

# ఎమ్మెల్యే బలాలకు శుభాకాంక్షలు



మలక్‌పేట ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించిన అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలకు పాత మలక్‌పేట డివిజన్‌కు చెందిన పలువురు ఎంఐఎం నాయకులు శుభాభినందనలు తెలిపారు. సలీంనగర్, పాత మలక్‌పేట డివిజన్‌లోని వివిధ కాలనీలకు చెందిన నాయకులు డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ ఆధ్వర్యంలో శుక్రవారం పంజేషాలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసిన వారు శాలువాకప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, నాయకులు పాల్గొన్నారు. *– మలక్‌పేట, డిసెంబర్ 8*

# తాగునీటి ఇబ్బందులు తొలగించాలి

**ఎమ్మెల్యే బలాల**

సైదాబాద్, డిసెంబర్ 8 : ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులేదని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని పల్టాన్‌లో ఆయన జలమండలి అధికారులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలుషిత తాగునీటి సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని తొలగించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్, జలమండలి ఏజీఎం ఖాజా మొహిద్దీన్, డీజీఎం శీలా రాణి, మేనేజర్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



అక్బర్‌బాగ్ పల్టాన్‌లో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

# శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని వినతి

బండ్లగూడ, డిసెంబర్ 8 : శ్మశానవాటికకు కేటాయించిన స్థలంలో కొందరు కబ్జాకోరులు లేఔట్ చేస్తున్నారని, ఆ స్థలాన్ని కాపాడి శ్మశానవాటికకు ఏర్పాట్లు చేయాలని స్థానిక ప్రజలు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికిందర్‌గూడ సర్వే నంబర్9లో మూడెకరాల స్థలాన్ని గత కొన్నేండ్ల కిందట స్థానికుల విజ్ఞప్తి మేరకు శ్మశానవాటిక ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాగా, ప్రస్తుతం ఆ స్థలంలో కొందరు కబ్జాకోరులు లేఔట్ చేసి అమ్మేందుకు చూస్తున్నారన్నారు. అధికారులు స్పందించి వెంటనే ఆ అక్రమ వెంచర్‌ను అడ్డుకొని శ్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగుల నరేందర్, రాములు, మహేందర్, మన్నే నవీన్ తదితరులు ఉన్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

# రేపు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

అత్తాపూర్, డిసెంబర్ 8 : ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు పూర్ కేర్ పోలి క్లినిక్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ జనప్రియ ప్రాంతంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ హెల్త్ క్యాంప్ కొనసాగుతుందన్నారు. పాల్మోంటరీ ఫంక్షన్ టెస్ట్, అడల్ట్ వ్యాక్సినేషన్ ఎడ్యుకేషన్ సెంటర్, రాన్‌డమ్ బ్లడ్ షుగర్, జనరల్ హెల్త్ చెకప్స్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ రోహిత్‌రెడ్డి, డాక్టర్ శరదాలు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేపు మణికొండ రెడ్డి ఫౌండేషన్ కార్తిక వనభోజనాలు

మణికొండ, డిసెంబర్ 8: మణికొండ రెడ్డి ఫౌండేషన్(ఎంఆర్‌ఎఫ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కార్తిక వనభోజన మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నార్సింగిలోని కేవీఎంఆర్ ఫ్రైడ్ గార్డెన్స్‌లో ఈ మహోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మణికొండలోని రెడ్డి సోదరసోదరీమణుల ఆత్మీయ సమ్మేళనంతోపాటు కార్తిక వనభోజనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు సైతం నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నామన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డి కులస్తులు, బంధువులు వేలాది మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, డిసెంబర్ 8 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ కాలడేరా ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు కాలడేరా, యశ్రఫ్‌నగర్, నల్గొండ చౌరస్తా, పెట్రోల్ పంప్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఓటర్ల సవరణను సమర్థవంతంగా చేపట్టాలి



రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశమైన ఉప కమిషనర్ రవికుమార్

**డీసీ రవికుమార్**

బండ్లగూడ, డిసెంబర్ 8 : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఓటర్ల సవరణలు సమర్థవంతంగా చేపట్టాలని బీఎల్‌ఓ సూపర్‌వైజర్లను రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో బీఎల్‌ఓ సూపర్‌వైజర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ వారికి తగిన సూచనలు చేశారు. 1 జనవరి 2024 వరకు 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవచ్చన్నారు. దీంతోపాటు ఇప్పటివరకు ఉన్న ఓటరు జాబితాలో తప్పు ఒప్పులను సరిదిద్దాలన్నారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల పేర్లు నమోదు అయి ఉండటం, మరణించిన వారిని గుర్తించి వారి పేరును ఓటరు జాబితా నుంచి తొలగించడం, ఓటరు జాబితాలో ఉన్న పేర్లు దగ్గరగా ఉన్న పోలింగ్ స్టేషన్లకు మార్చడం వంటి సవరణలు ఈనెల 20వ తేదీలోపు సరిదిద్దాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీ రాజారాణి ఉన్నారు.

# గణపతి ఆలయ వార్షికోత్సవం

మలక్‌పేట హరిహర మైసమ్మ క్షేత్రంలోని గణపతి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో గణపతిహోమం, అభిషేకం, వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు నిర్వహించిన హోమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
*– సైదాబాద్, డిసెంబర్ 8*



**PUBLIC NOTICE**

The general public at large is hereby informed that my client Smt. Penumancha Lakshmi Kumari W/o P. Raja Babu Raju, is the absolute owner of Plot No.42 in Survey No. 133, admeasuring 555.55 Sq yards or 464.43 Sq Metre, situated at Namana Beauty Towers, Narsinghi Village & G.P. Rajendranagar Mandal, Ranga Reddy District by virtue of Registered Sale Deed bearing Document No. 3028/2000 dated 18-07-2000.

My client states that she has lost her original document i.e. Registered Sale Deed Document No. 3028/2000 dated 18-07-2000 while she was travelling in auto on 06-12-2023 from Jumerath Bazar to Goshamahal she has lost the same and inspite of her best efforts she could not trace it and it is lost beyond recovery. That the finders of the same are hereby requested to return the same to the undersigned or to my client immediately.

The members of general public are hereby cautioned not to enter into any sort of transactions with anybody with the lost documents in respect of the above- mentioned property. If any person(s) enter into any transaction in respect of the above-mentioned property, the same will be at their own risk and peril.

**Sd/- ATTORNEY LAW FIRM**
Advocate
# 11-6-648, Opp:2nd Gate,
Metropolitan Criminal Court,
Nampally, Hyderabad- 500004
Ph. No. 7337046468/9346697903